# చాక్ బోర్డ్

### -విభాష్యం సూరేడు

ఆనంద్ నగర్‌లో అందంగా కనపడే ఆ భవంతి పేరు 'ఆనందభైరవి'.

ఆ భవంతిలో—

ఓ గదిలో, ఓ సమయంలో—

"ఈ పూట వంకాయకూర బాగా వుందని ఇప్పటికి ఐదుమార్లు చెప్పారు. ఆ మూడో కోడలు చేసిందల్లా మీకు రుచిగానే కనిపిస్తుంది అలాగని రోజూ ఆవిడగారిచేతే వంట చేయించటానికి మళ్ళీ మనసొప్పుకోదు అప్పుడూ పొంగా. అంతంత మాత్రంగా అంటే అంటుకట్టు పెళ్ళో రోజు వంటింట్లోకి వెళ్ళితే, మరి ఆమె వంటకం మీకు పెళ్ళైటగా కనిపించక ఇంకెలాగుంటుంది?"

ఇది ఆ యింటి పెద్దకోడలు అత్తగారిని దుయ్యబట్టే విధానం.

మరో గదిలో అదే సమయంలో—

"నేను మాట్లాడేది మా అన్నయ్యగురించి వాడి ఉద్యోగం గురించీ, వాడి హోదా గురించీనూ. మీ అన్నయ్య విషయం నేనసలు మాట్లాడనే లేదు. అనవసరంగా మీరే అతన్ని మా అన్నయ్యతో పోల్చి చులకన చేసుకుంటున్నారు. ఈ ఉడుకుబోతుతనం మీ వంశంలో వరిపాటే అని విన్నాను"

ఇది ఆ యింటి కోడికోడళ్ళిద్దరి మధ్య జరిగే రభసలో ఒక చిన్న భాగం. ఆ తరువాత వినిపించే నేపథ్య సంగీతంలో గ్లాసులు పగిలిన చప్పుడు.

మరో గదిలో మరో సమయంలో—

"మీరేదో గొప్పగా ప్రమోషన్లు తెచ్చేసుకుంటున్నారని విర్రవీగిపోతున్నారు. కాని ఒక్కసారి మీలో మీరు ఆలోచించుకోండి ఒక్కొక్క ప్రమోషనూ వచ్చిన సందర్భంలో నైతికంగా మీరు ఒక్కొక్క మెట్టూ దిగజారిపోతున్నారనే నాకనిపిస్తుంది సిగరెట్టు ఎదుటివాడు కాలుస్తుంటేనే మీకు కడుపులో తిప్పుతుందనేవారు. చల్ల మజ్జిగ తాగితేనే 'కిక్' వస్తుందని భయపడేవారు. ఇప్పుడు ఈరోజుల్లో తప్పతాగకుండా ఇంటికి రావడమంటే అదో మహాపాతకంలా పరిగణిస్తున్నారు మన సంసారంలో ఆనందాన్ని కూలగొట్టేస్తున్నారు"

ఇది ఆ యింటి ఆడపడుచు ఆలస్యంగా ఇంటికి వచ్చిన తన భర్తకు పలికే ఆహ్వాన సందేశం. ఆ తరువాత కొంతసేపు ఏడుపులూ, రాగాలు.

ఇలా ఆ యింట్లో జరిగే కొన్ని సంఘటనలు విన్న ఆ యింటి పెద్దకొడుకు డాక్టరు చంద్రశేఖర్‌కు సడన్‌గా తట్టింది. ఆ భవంతియొక్క పేరుకూ, ఆ యింట్లో జరిగే విషయాలకూ ఏ మాత్రం సంబంధం లేకుండా పోతోందని.

ఆ యింటిలో చిన్న చిన్న సమస్యలు నానాటికి పెరిగి పోతున్నాయనీ, ఆ యింటి వ్యక్తుల మధ్య అంతరాలు అధిగమిస్తున్నాయనీ, ఒకనాడు అందరికీ ఆదర్శప్రాయంగా కనిపించిన ఆ సంసారం తన కళ్ళఎదుట ముక్కలుగా మారిపోతోందనీ, 'ఆనందభైరవి'లో ఆనందం కరువై పోతోందనీ అతనికి చాలా గట్టిగా అనిపించింది.

అంతే! అనాటినుంచి ఆ యింటి అబ్సెంట్ మైండెడ్ ప్రొఫెసర్‌గా పరిగణింపబడ్డవాడల్లా, ఒక్కసారి నిద్ర విదిలించాడు బెడ్‌రూమ్‌కి వెళ్ళి సిగరెట్ వెలిగించాడు. ఎదురుగానున్న అద్దంలో తన పతిబింబం కనుపించింది

"ఒరేయ్ చంద్రశేఖర్ ఏమిటిరా యిది?" అంది ఆ ప్రతిబింబం "కమ్యూనికేషన్సు అనే సబ్జక్టులో ఈ దేశంలో నిన్ను మించినవాడు లేడని జయభేరి మ్రోగిస్తున్నావే? మరి నీ యింట్లోని యీ గొడవలన్నీ... నువ్వేమీ చెయ్యలేవా?" అంటూ హేళన చేసింది.

డాక్టర్ చంద్రశేఖర్ తమ్ముళ్ళనిద్దరినీ పిలిచి తన గదిలో సమావేశపరిచాడు. పదిహేను నిమిషాలపాటు వారితో చర్చలు జరిపాడు.

అంతే! ఆ మర్నాడు ఆ భవంతిలో అదో చక్కని సన్నివేశం.

ఆ యింటి యింపోర్టెడ్ కారులో హుందాగా ఊరేగింపు పెళ్ళికొడుకులా కారు రేడియోలో వినవచ్చే సన్నాయి పాట నేపథ్య సంగీతంతో ప్రవేశించింది. ఆనందభైరవి భవనంలో ఓ చక్కని 'చాక్ బోర్డు' (మన క్లాసు రూంలో కనుపించే బ్లాక్ బోర్డునే ఇప్పుడు ఎక్కువగా చాక్ బోర్డు అని అంటున్నారు)

ఆ గ్లాస్ చాక్ బోర్డును అన్నదమ్ములు ముగ్గురూ అతి సున్నితంగా కారునుంచి దింపగానే ఆ యింటి పనిమనిషి హారతి పట్టింది. ఆ బోర్డునుఅందమైన పూలహారాలతో అలంకరించారు ఆ యింటి మనుమలు పదిమంది పిల్లలు, ఆ యింటి మిగతా సభ్యులూ అంతా కళ్ళప్పగించి చూస్తుండగా, ఆ భవంతి మధ్య హాలులో హుందాగా తనకో స్థానం ఏర్పరుచుకుంది ఆ చాక్ బోర్డు.

ఆరోజు ఆదివారం. సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది.

మధ్య హాలులో ఆ యింటి సభ్యులంతా హాజరయ్యారు చాక్ బోర్డుకు ఒక ప్రక్కన డాక్టరు చంద్రశేఖర్ నిలబడ్డాడు చేతిలో ఒక

మధ్య హాలులో ఆ యింటి సభ్యులంతా హాజరయ్యారు చాక్ బోర్డుకు ఒక ప్రక్కన డాక్టరు చంద్రశేఖర్ నిలబడ్డాడు చేతిలో ఒక ముద్ద ముక్కతో మరోవైపు అతని ఇద్దరూ తమ్ముళ్ళూ సోఫాలో కూర్చున్నారు గోడ గడియారం నాలుగ్గంటలు కొట్టింది అంతా నిశ్శబ్దం....



సుద్దముక్కతో; మరోవైపు అతని ఇద్దరు తమ్ముళ్ళు సోఫాలో కూర్చున్నారు. గోడ గడియారం నాలుగ్గంటలు కొట్టింది. హాలంతా ఒక్కసారి నిశ్శబ్దంగా మారిపోయింది.

డాక్టరు చంద్రశేఖర్ ఆ లేత నీలిరంగు చాక్ బోర్డుమీద గోపీ రంగు సుద్దముక్కతో రాయడం మొదలు పెట్టాడు.

"ఈనాడు మనకెంతో సుదినం. మన 'ఆనందభైరవి' చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. 'ఆనందభైరవి' మనుగడలో ఒక ముఖ్యపాత్ర వహించడానికీ, మనందరిమధ్య నాలుగు కాలాలపాటు మనడానికీ ఈ ఛాక్ బోర్డు ఈనాడు మనింటికి వచ్చింది. దీనికి మీరంతా ఆహ్వానం పలుకమని కోరుతున్నాను"

హాలంతా కరతాళధ్వనులతో నిండిపోయింది డాక్టర్ చంద్రశేఖర్ మళ్ళీ వ్రాయడం మొదలు పెట్టాడు.

"మన ఇంట్లో జరిగే కొన్ని కొన్ని సంఘటనలు మనం ఒకసారి విమర్శిం చూసుకుందాం. ఈ యింటికి నిజంగానే దిష్టి తగిలిందనిపిస్తోంది. నాకు చాలా జ్ఞాపకం.... ఇదే భవనం ఓ ఇరవైయేళ్ళ క్రిందట ఆనందానికి ఆలవాలంగా, సార్థకనామధేయు రాలిగా వెలిగిపోయేది. ఓ గదిలో తమ్ముడు రంగనాధ్ వాయులీనాఖ్యానం. మరో గదిలో చెల్లెలు సరస్వతి వీణానాదాప్రవంతి. ఇంకొక గదిలో నాన్నగారి తెలుగు కవితా విభావరి. ఇలా సుఖసంతోషాలకు ప్రతీకగా నిలచి. ఈ వీధివారందరిచేత 'భళా!' అనిపించుకున్న ఈ భవంతిలో ఈనాడు వినవచ్చేది ఏమిటి? గొడవలు, దెబ్బలాటలు, చిలిపి కయ్యాలు.

వీటన్నింటికీని కారణమేమిటని ఒకసారి ఆలోచించారా? మన ఇంట్లోవున్న వ్యక్తుల భావాలలో, దృక్పధాలలో, హాబీలలో చాలా చాలా తేడాలు ఉండవచ్చు అయినా మనో పదేళ్ళ మన అంతా కలిసి జీవించాలని మన తల్లిదండ్రులకోసం మనం ఒక నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయంప్రకారమే అందరం కలసి వుంటున్నాము.

ముగ్గురన్నదమ్ములు, ఇద్దరక్క చెల్లెళ్ళు వాళ్ళవాళ్ళ పిల్లలు, ఈ యింటి యజమానులైన మన తలిదండ్రులూ—ఇలా అంతా కలసి, ఈ యింట్లో మనం ఇరవై మంది సభ్యులం వున్నాం. ఈ సభ్యుల్లో తరాల అంతరాలు, చదువులో వ్యత్యాసాలూ—మొదలైనవి ఎన్నో వుండడం సహజమే!

కాని, ఒకరినొకరు సమంగా అర్థం చేసుకో గలిగినప్పుడూ, ఒకరు చెప్పిన మాటలు మరొకరికి సమంగా అర్థమయినప్పుడూ ఈ గొడవలు రావు. మధ్యమధ్య మన ఇంట్లో ఇలా చిరుమంటలు రగులుతున్నాయంటే వాటన్నిటికీ నాకు కనిపిస్తున్న ఒకే కారణం— మనందరిమధ్యా విపరీతంగా పెరిగిపోయిన 'కమ్యూనికేషన్ గాప్'. భయంకరమైన ఈ వాధి మరింత పెరగకుండా అరికటడానికి ఉప యోగపడే సాధనమే ఈ 'చాక్ బోర్డు' రేపటి

నుండి మనమంతా ఓపని చేయాలి ఒకరు చెప్పింది మరొకరికి నచ్చకపోయినా, ఒకళ్ళను తున్నది మరొకళ్ళకు రుచించకపోయినా, గప్ చుప్‌గా వచ్చి వారి వారి భావనలు ఈ బోర్డు మీద రాసేయాలి. ఒకరికి మరొకరు ఎదురుగా ఒక విషయం చెప్పలేకపోయినప్పుడు అది మనసులో ఉంచుకోకుండా ఈ బోర్డుమీద వ్రాసేయాలి. దీనివల్ల కక్షలు పెరుగవు. మన మధ్య అభిప్రాయ భేదాలు తగ్గింది మన మను గడలో సామరస్యం పెంచే ఒక అత్యుత్తమ మైన అభివృద్ధి సాధనంగా ఈ బోర్డును మీరు ఉపయోగించుకోవాలి.

ఈ సందేశం బోర్డుమీద వ్రాయడానికి చాలా శ్రమపడ్డాడు డాక్టర్ చంద్రశేఖర్. పై మాట లన్నీ బోర్డుమీద యిరికించడానికి ముందర వ్రాసిన పంక్తులు చెరుపుతూ, అదే స్థలంలో క్రొత్తపంక్తులు వ్రాశాడు. అచ్చట సమావేశ మైన వ్యక్తులకు ఆకర్షణగా ఉండడం కోసం ఆ నీలిరంగు చాక్‌బోర్డు మీద అనేక రంగుల సుద్దముక్కలు మార్చిమార్చి ఉపయోగించాడు తన సందేశం పూర్తి చేశాక, నుదుటిపై పట్టిన చెమటను ఎడమచేత్తో తుడుచుకుంటూ సభ్యు లందరి వంకా ఒక్కసారి చూశాడు. కొందరు ముసిముసిగా నవ్వుతున్నారు. కొందరు మూతి విడాయించుకు కూర్చున్నారు. కొందరు ప్రక్క వాళ్ళతో గుసగుస లాడుతున్నారు. చిన్నపిల్లలు ఆరాత ఇంకా చదువుతూనే వున్నారు.

యువకులైన పిల్లలు చాలా ఉత్సాహంగా తనను అభినందిస్తున్న భావనతో కనుపించారు. అందరికీ ఏకగ్రీవంగా డాక్టర్ చంద్రశేఖర్ మీద గౌరవం ఉండడం వలన ఎవరు పైకేమీ మాట్లాడలేదు సభ ముగిసింది.

డాక్టర్ చంద్రశేఖర్ ఆఫీసుకు వెళ్ళేముందు రోజూ ఆ చాక్‌బోర్డును ఒక్కసారి చూసే వాడు. వింత వింత సందేశాలెన్నో వెలిబుచ్చు తోంది ఆ ఛాక్‌బోర్డ్.

"తాతయ్యా ఎల్లుండి నాపుట్టిన రోజు. మా ఫ్రెండ్సంతా వస్తారు. మేమంతా డాబామీద ఆడుకుంటాం. అల్లరిచేస్తాం. మాగోల భరించ లేకపోతే ఓ రెండు గంటలసేపు లైబ్రరీకి వెళ్లిరా!

—మనవడు, సుధాకర్

"అత్తగారూ, రేపు వంట డ్యూటీ నాది. మీ ఆరోగ్యానికి సరిపడేట్లుగా ఏకూర చేయ మంటారో, పొద్దున్నే చెప్పేయండి. చేసేసిన తరువాత తినలేక బాధపడకండి.

మీ కోడలు-సంధ్య

"సుధా! ఈరోజు మా ఆఫీసులో ఎక్కువ పని వుంటుంది. నే రావడానికి చాలా ఆలస్య మవుతుంది. భోజనం చేసేసి వస్తాను. నా కోసం నిరీక్షించక భోంచేసి హాయిగా పడుకో. నేవచ్చి లేపుతాను.

—పి రంగనాథ్

కాల్చుకోడానికి

-అయి స్పార్






నిలబడు

ఓ సర్కస్ కంపెనీ అధికారి వర్క్ షాపు చూడ్డానికొచ్చాడు

అందరూ లేచి నిలుచున్నారు. ఓ పనివాడు నిలబడలేదు.

"నేను రాగానే నిలబడాలని తెలీదూ?" కోపంగా అన్నాడు.

"చిత్తం ... నాకు కాళ్ళు లేవని తెలుసుకదాండీ?" అన్నాడా పనివాడు

"పోనీ చేతుల మీద ఎందుకు నిల బడకూడదూ" అన్నాడు అధికారి.

—పి. ఎల్. వర్చస్వి (హైదరాబాద్)

"నాన్నగారూ! నా క్లాస్‌మేట్ మోహన్ అంటే నాకెంతో ఇష్టం. అతను జడ్జిగార బ్బాయి. అతన్ని నేను ప్రేమిస్తున్నాను. ఆ తరువాత చెప్పలేదని మీరూ, అమ్మా బాధ పడొద్దు.

-ఉష

డాక్టర్ చంద్రశేఖర్‌కు ఆ చాక్‌బోర్డు మీద నానాటికీ మక్కువ పెరిగిపోయింది, 'ఆనంద భైరవిలో' 'కమ్యూనికేషన్ గాప్' క్రమంగా తగ్గుతూ ఆనందం మళ్ళీ మొలకెత్తుతోందని మధ్యమధ్య అతనికి అనిపిస్తోంది. దానంతటికి కారణం ఆ చాక్‌బోర్డే అని అతనికి తెలుసు. ఎవ్వరూ లేని సమయంలో దాన్ని ఆప్యా యంగా నిమురుతుంటాడు. ముద్దెట్టుకుంటాడు. ఆరడుగుల పొడవు అయిదడుగుల వెడల్పుగల ఆ బ్లాక్ చాక్‌బోర్డుకు చక్కని ఫ్రేమ్‌కూడా కట్టించాడు. రంగురంగుల సుద్దముక్కలు ఎప్పుడూ తరగకుండా దానిదగ్గర ఉంచేవాడు. ఇరవై మంది సభ్యులలో రోజురోజుకూ కలిగే వింతవింత భావాలను వివరించి చెప్పే సాధ నంగా ఆ చాక్‌బోర్డు ఉపయోగపడుతున్నందుకు తనలో తానే గర్వపడి పోయేవాడు.

'కమ్యూనికేషన్' సబ్జక్టు మీద తను క్లాస్ తీసుకున్నప్పుడల్లా ఈ చాక్‌బోర్డు ప్రయోగం గురించి వివరించి చెప్పేవాడు చాక్‌బోర్డు కళాశాలల్లోను, ఆఫీసులలోనే కాకుండా మన ఇళ్ళలోకూడ ఎంతెంత మంచి పనులకు ఉప

యోగిస్తుందోనని వివరిస్తూ ఒక మంచి పుస్తకం ప్రచురించాడు. సంసారంలో చిరుమంటలూ వాటి నివారణలో "చాక్‌బోర్డు పాత్ర" అనే అంశంపై ఓ రిసెర్చి పేపరు తయారు చేసాడు.

చాక్ బోర్డుపై తను చేసిన కృషిని ప్రశంసిస్తూ తన ఇన్‌స్టిట్యూట్ వారు ఒక మహాసభ ఏర్పాటు చేశారు. వందలాదిమంది హాజరయిన ఆ సమావేశంలో మెడనిండా పూలదండలు పడ్డాయి డాక్టరు చంద్రశేఖర్‌కు. "ప్రతిఇంటా ఓ చాక్‌బోర్డు ఉంటే ఒకమేలైన మార్పు పొడచూపుతుంది. చాక్‌బోర్డు ఒక అత్యున్నతమైన అభివృద్ధి సాధనం" అని తన ప్రసంగం ముగించగా, ఆ హాలంతా సభికుల కరతాళ ధ్వనులతో చాలాసేపు మారుమ్రోగింది.

తన మెడలోపడిన హారాలన్నింటిని కారులో పెట్టుకుని ఇంటికి చేరుకున్నాడు డాక్టర్ చంద్రశేఖర్. అన్నింటిలో పెద్ద దండను స్వయంగా తన చేతులారా మోసుకుంటూ హాలులోకి వచ్చాడు, చాక్ బోర్డును అలంకరించుద్దామని.

ఎదురుగా కనుపించిన దృశ్యం చూసి షాక్ తిన్నాడు : తన ప్రియాతిప్రియమైన చాక్‌బోర్డు పగిలిపోయి కుప్పగా కూలిపోయి వున్నది. హాలులో ఎవరూ లేరు అయోమయంగా ఆ గాజు పెంకులన్నీ దగ్గరకు చేర్చాడు చాక్‌బోర్డు అసలు రూపం ఒక్కసారి చూడడానికి.

తెలిసీ తెలియని వ్రాతలో ముక్కలు ముక్కలుగా పడివున్న ఆ చాక్‌బోర్డుపై ఇలా వ్రాసి వున్నది.

"ఈ చాక్‌బోర్డు మాకేమీ నచ్చలేదు. దీన్ని గురించి మన ఇంటికి ఫోనులెక్కువయిపోయాయి. మనకొంపతగాదాలకూ, గొడవలకూ అశాంతికీ ఆటపట్టుగా వున్నదనీ ఇచ్చట నివసించే సభ్యులకంటే చాక్ బోర్డే మహా గొప్పదనీ మన సంసారపు ప్రతిష్ఠ తిరిగి నిలబడడానికి చాక్‌బోర్డు మాత్రమే బాధ్యురాలనీ అందరూ అనుకోవడం మాకు ఇష్టంలేదు నిజానికి ఈ చాక్‌బోర్డు మా మధ్య గొడవలు మరింత పెంచుతుంది. అందుకనే అందరం కలిసి దీన్ని ఉమ్మడిగానే పగులగొట్టాము".

ఆ ముక్కలన్నింటినీ జాగ్రత్తగా పేకరించి ఓ పెట్టెలో పెట్టాడు డాక్టర్ చంద్రశేఖర్, తను తెచ్చిన పూలదండతో ఆ పగిలిన ముక్కలను అలంకరించి, వాటిపై వరుసగా అశ్రుధారలు విడిచారు. పెరట్లోకి వెళ్లి తమ్ముళ్ల సహాయంతో దానికో పాలరాతి సమాధి కట్టాడు.

ఆ సమాధిపై ఇలా రాయించాడు.

"కోడికోడళ్ళు, ఆడపడుచులూ అత్తాకోడళ్ళు మన సంసారాలలో వున్నంతకాలం వారిమధ్య పెరిగే సమస్యలను భగవంతుడు కూడా ఆపలేడు. పాపం ఈ చాక్‌బోర్డు ఏం చేస్తుంది: కమ్యూనికేషన్ గాప్‌ని ఆఫీసుల్లోనూ పెద్దపెద్ద సంస్థల్లోనూ చాలావరకు తగ్గించగలం గాని మన సంసారాలలో దాన్ని నిర్మూలించగలమనుకోవడం పెద్ద పొరపాటు. మన సంసారాలు ఇలా వున్నంతకాలం, కమ్యూనికేషన్ గాప్స్ ఉంటూనే ఉంటాయి. అవి రాకుండా చూద్దామనుకున్న ఎంత భగీరథ ప్రయత్నానికైనా, ఈ "చాక్ బోర్డ్" గతే పడుతుంది". ✻





